కప్పగంతుల మల్లికార్జునరావు



మోడల్స్ : మాధురి, చక్రపాణి            ఫొటో – బి. వి. రెడ్డి

కల్పన సంపన్న కుటుంబంలో పుట్టింది. పైగా నలుగురు అన్నదమ్ముల మధ్య ఆ కుటుంబానికి కలిగిన వొక్కగానొక్క ఆడపిల్ల అంచేత చిన్నప్పటినుంచి ఆమెను చాలా గారాబంగా పెంచేరు.

తండ్రీ, అన్నదమ్ములు గారాబం వొక ఎత్తు, తల్లిసుభద్రమ్మగారాబం వొక ఎత్తు. కల్పనకు పదహారేళ్ళు వచ్చినా సుభద్రమ్మకు ఆమె యింకా చిన్న పిల్లే. కల్పన కూడా తల్లిని వదిలి వొక్కక్షణం వుండలేదు.

కల్పనకు చదువు అంతగా అబ్బలేదు. అందుకు ఆ యింట్లో ఎవరూ విచారించలేదు. అయితే ఆమె పెళ్ళి మాత్రం ఆ యింటికి వో సమస్యే అయింది.

వద్దెనిమిదేళ్ళు నిండుతున్నా సుభద్ర కూతురు పెళ్ళి విషయంలో తొందరే చూపలేదు. పెళ్లి చేసి కూతుర్ని ఎవరింటికో పంపటం ఆమెకు సుతరామూ యిష్టంలేదు. అంచేత కల్పన తండ్రి కేశవరావే నడుం కట్టాల్సి వచ్చింది.

చదువు మానేసేక కల్పన బోలెడన్ని తెలుగు నవలలు, కథలు చదివింది. స్నేహితురాళ్ళ పెళ్ళిళ్ళు చూచింది. అంచేత ఆమెకి తనూ పెళ్ళి చేసుకోవాలన్న కోరిక బయలుదేరింది వొకవైపు. అయితే మరోవైపు పెళ్ళి చేసుకొంటే తల్లినివదిలిపోవాలే అన్న బాధ, భయమూ వున్నాయి.

'చిన్న పిల్ల. అప్పుడే దానికి పెళ్ళికేం తొందరొచ్చింది చెద్దురూ' అంటూ పెళ్ళిప్రయత్నాలకి వాయిదా వెయ్యాలని చూచింది సుభద్ర.

కానీ కేశవరావు ప్రేమించే మనిషి అంత ధనమున్నా వయసు మీరితే కూతురిపెళ్ళి మరీ పెద్దసమస్య అవుతుందని ఆయనకి తెలుసు. కాగా కొడుకులిద్దరూ మరదలు పెళ్ళి చేయాలని పట్టుదలగా వున్నారు. పైకి అనకపోయినా కొడుకులూ భార్యల అభిప్రాయాలనే సపోర్టు చేస్తున్నారని ఆయనకి తెలుసు

'పెళ్ళి చేస్తారో చెయ్యరో మీ యిష్టం. కానీ కల్పనను మాత్రం పెళ్ళిచేసేక అత్తవారింటికి పంపటానికి వీల్లేదు. కావాలంటే అల్లుడినే యిక్కడ వుండమనండి' అనిమొరాయించింది సుభద్రమ్మ. అంటే యిల్లరికపు అల్లుడిని తెచ్చుకోవాలని ఆమె అభిప్రాయం అన్నమాట!

కొడుకులు కోడళ్ళు కల్పనకు గొప్ప సంబంధం తెచ్చి ఘనంగా పెళ్ళి చేయాలన్న అభిప్రాయంలో వున్నారు. అటు చదువు, యిటు సంపద, కుటుంబ సంప్రదాయాలు అన్నీ వుండి, అల్లుడు యిల్లరికం వస్తానంటే వాళ్ళకుఅభ్యంతరంలేదు. అయితే యిల్లరికంతెచ్చుకోటం కోసం ఎవరో బజారునపోయే వాడికి కల్పనను అంటగట్టటాన్ని మాత్రం వాళ్ళు అంగీకరించలేదు.

"ఏమ్మా, నీకు పెళ్ళి చేయాలనుకొంటున్నా, నీ అభిప్రాయం ఏమిటి?" కల్పననే అడిగేడు కేశవరావు.

"అభిప్రాయం ఏమిటి? పెళ్ళి చేసుకొంటాను."

"అదికాదు. మరి మమ్మల్నందర్నీ వదిలేసి అతన్తో వెళ్తావుగా?"

"అమ్మో" అంటూ ఆమె బెదిరిన లేడిల్లా చక్రాల్లాంటికళ్ళను తిప్పింది. "మరైతే అమ్మను కూడా నాతో పంపిస్తావా?"

ఏమని జవాబు చెప్పగలడు? తలిదండ్రులకి డబ్బుండటం, పిల్లల్ని గారాబంగా పెంచటం, వొక్కో సందర్భంలో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో ఆయన కాక్షణంలో తెల్సివచ్చింది.

"మరి నీకెలాంటి భర్త కావాలనుకుంటున్నావు?" మాట మార్చకు అడిగేడు కేశవరావు. కల్పన మాత్రం తడుముకోకుండా వెంటనే సమాధానం యిచ్చింది.

"డబ్బుండాలి-బోలెడంత. బాగా చదువుకున్నవాడు కావాలి. భార్యను బాగా చూచుకొనేవాడులా వుండాలి. నేను చెప్పిన మాటనల్లా వినాలి. పెద్ద వుద్యోగం చేస్తుండాలి ఇంతెందుకు? అబ్బ సినిమాల్లో, నవల్లో హీరోలా అన్ని లక్షణాలతో యింత్తెత్తున అందంగా వుండాలి."

కేశవరావు నవ్వేడు -ఏడవలేక!

భార్యదొక దోవ. కొడుకులు కోడళ్ళు వొకదోవ. కూతురికి అన్ని దోవలూ కావాలి. యీ పరస్పర వైరుధ్యాల మధ్య పెళ్ళి కొడుకును వెతకటం అంత డబ్బుండీ, మందీ మార్బలం వుండీ, కేశవరావుకు సులభమైన పనేంకాదు.

అలా వొక్కగానొక్క కూతురు పెళ్ళి విషయంలో హైరానపడుతుండగానే ఆయన భానుమూర్తిని చూచాడు.

భానుమూర్తి మన్మధుడి అవతారం అన్నట్టు వుంటాడు. యమ్మే ఫస్టు క్లాసులో పాసయ్యాడు. పక్కనున్న వూరే. వొకప్పుడు బాగా బతికిన కుటుంబమే. అయితే తండ్రి బతికున్న రోజుల్లోనే చితికిపోయింది. మెరిట్ స్కాలర్ షిప్పులతోటి చదువుకొన్నాడు. పల్లెటూర్లో వొక్క పాత యిలు తప్ప అతనికి దమ్మిడీ ఆస్తిలేదు. తల్లి తప్ప 'నా' అన్న వారెవ్వరూలేరు.

యమ్మే చదువుతున్న రోజుల నుంచి అతను ఎన్నో వుద్యోగాలకి దరఖాస్తులు పెడ్తూనే వున్నాడు. పరీక్షలు రాస్తూనే వున్నాడు. ఇంటర్వ్యూలకు హాజరవుతూనే వున్నాడు. యమ్మే అయిపోయి సంవత్సరమ

**అత్తగారి అనురాగం ఎక్కువయ్యేకొద్దీ కల్పనకు అమ్మ మరీ మరీ గుర్తుకు రాసాగింది. అత్తగారిల్లు వోపెద్ద జైలులా, భర్త జైలు అధికారిగా, అత్తగారు కాపలదారుగా కన్పించసాగేరు. ఆ జైలునుంచి తప్పించుకోవటానికి మార్గాలు వెతుకసాగింది.**



యినా వొక్క వుద్యోగం రాలేదు. అంచేత అతనికి పరీక్షలు వ్రాసి యింటర్వ్యూలకి వెళ్ళివచ్చినంత మాత్రాన వుద్యోగాలు రావేమోనన్న భయం పట్టుకుంది.

వస్తుతః అతను సమస్యలను దృఢచిత్తంతో, ధైర్యంగాఎదుర్కొ గలిగిన ప్రవృత్తి కలవాడు. తెలివి గలవాడు, చురుకైనవాడు కావటం చేత భవిష్యత్తుమీద గొప్ప ఆశ వున్నవాడు. తన ప్రజ్ఞ తనకితెల్సు. అయినా లోకరీతి అతనిలో కించిత్తు పిరికితనాన్ని, భయాన్ని కలిగించింది.

అంచేత వుద్యోగం రావాలంటే రెకమండేషన్ తప్పదేమోనన్న నిర్ణయానికి వచ్చేశాడు. ఆ సమయంలో ఎవరో కేశవరావును పట్టుకోమని సూచించారు.

కేశవరావు వృత్తి వ్యాపారమే అయినా అతనికి రాజకీయ నాయకులతో పరిచయాలున్నాయి. జిల్లాలో అతని మాటకు విలువ వుంది. వూళ్లో కాలేజీలు, స్కూళ్ళదగ్గరనుంచీ ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలతో సంబంధం వుంది.

"నీలాంటి తెలివిగల వాడంటే ఆయనకి అభిమానమే లేవోయ్. పైగా మాకులమే. సహాయం చేస్తాడేమో. వెళ్ళి కలువు. నష్టమేం లేదుగా"

అలాగే భానుమూర్తి అలా కేశవరావు దగ్గరికెళ్ళేడు.

భానుమూర్తి కథవింటూనే కేశవరావు బిజినెస్సు బుర్ర చురుగ్గా ఆలోచించసాగింది. కల్పన వివాహ సమస్యకు చక్కటి పరిష్కారం కనిపించింది.

సరిగ్గా అదేసమయంలో ఆవూరి కాలేజీలో భానుమూర్తి సబ్జక్టులో లెక్చరర్‌పోస్టు వొకటి ఖాళీ ఏర్పడింది. ముందు దాన్ని భానుమూర్తికి యిప్పించేయాలని నిర్ణయించుకొన్నాడు.

"కాలేజీలో లెక్చరర్‌పోస్టు ఖాళీగా వుంది. దరఖాస్తు పెట్టు. వ్రాయిత్నిద్దాం" వ్యవహార పద్ధతిలో అన్నాడు.

భానుమూర్తి కేశవరావును 'వుపయోగించు'కోదల్చింది అంతకన్నా పెద్ద వుద్యోగ విషయంలో. అతను అయ్యేయస్ రిటన్ పరీక్షలో నెగ్గి అమధ్యే ఓరల్ యింటర్వ్యూకి వెళ్ళి వచ్చాడు. ఇంటర్వ్యూలో బాగా సమాధానాలిచ్చాడు. అయినా రవ్వంత రికమెండేషన్ వుంటే....

కానీ కేశవరావు తనకు తానుగా లెక్చరర్‌పోస్టు విషయం ప్రస్తావించాక అయ్యేయస్‌ను గురించి చెప్పలేకపోయాడు. ముందు ఏదో వొక వుద్యోగంవస్తే ఆ తర్వాత అయ్యేయస్ సంగతి చూచుకోవచ్చును కొన్నాడు.

అలా భానుమూర్తి కాలేజీ లెక్చరర్ అయ్యాడు. యీలోగా అతని పుట్టు పూర్వోత్తరాలన్నీ సేకరించాడు కేశవరావు. అతని ప్రణాళికకు ఆ వివరాలన్నీ సరిపోయాయి.

భానుమూర్తి తల్లితో ముందు మాట్లాడేసి వచ్చాడు. ఆమె పేరు వర్ధనమ్మ. ఆమె తన జీవితంలో అటు భోగాలను, యిటు పేదరికాన్నీ కూడా అనుభవించింది. అనాడు మిడిసిపడలేదు. యీనాడునిరాశతో కృంగిపోనూలేదు.

అనాడూ, యీనాడూ ఆమె వాంఛించింది వొక్కటే. కొడుకు పురోభివృద్ధి, సుఖం.

"వాడు అంగీకరిస్తే నాకు అంతకన్నా కావల్సిందేముంది బాబూ?

...ఆ ఆలోచనలు యీ అండ దొరికితే కాదంటానా? వాడి సుఖమే నా సుఖం"

"మీరు మాత్రం యీ పల్లెటూర్లో వొంటరిగా వుండటం ఎందుకండీ అక్కయ్యగారూ. బస్తీ వచ్చేయండి. అద్దెకొంపలు వెతుక్కోవాల్సిన అవసరం లేదు. నాకాబోయే అల్లుడికోసం కట్టించిన యిలు ఖాళీగానే వుంది."

"కానియ్‌లే నాయనా. ముందు ఆ నాలుగక్షింతలూ పడనియ్. ఆ తర్వాత మిగతావన్నీ చూచుకొందాం. అబ్బాయితోనే మాట్లాడండి"

అలా వర్ధనమ్మ దగర పచ్చజెండా వూపించుకొని, భానుమూర్తి వ్యక్తిత్వం దెబ్బతినని పద్ధతిలో నేర్పుగా అతన్తో వ్యవహారాన్ని నడిపించాడు.

అదేంచిత్రమో కల్పనను చూస్తూనే ఆమె ప్రేమలో మొల్లోతున యిరుక్కుపోయాడు భానుమూర్తి. ఆమె అందం ఎంత ఆకర్షించిందో అమాయకత్వం అంతకు మించి అతన్ని ఆకర్షించింది. అంతకు మించి, అతను కాబోయే భార్య చదువునీ, సంపాదననీ, తేబోయే కట్నాలనీ ఆశించలేదెన్నడూ.

కేశవరావు కుటుంబంలో భానుమూర్తి ప్రతి వొక్కరికీ నచ్చాడు. అటువంటి గొప్ప సంబంధాన్ని తేగలిగిన కేశవయ్య ప్రజ్ఞను అందరూ పొగిడేరు. 'మా నాన్న చాలా మంచివాడు' అంటూ ఆనందంలో పొంగిపోతూ సరిఫికెట్ యిచ్చింది కల్పన.

"అన్నీ బాగున్నాయికానీ కల్పన మాత్రం యిక్కడే వుంటాలి" సుభద్రమ్మ, ఎందుకైనా మంచిదని ముందో హెచ్చరిక వార్నింగు యిచ్చింది.

"ఎంత పిచ్చిదానివే అతనెక్కడికి పోతాడు? అందుకేగా లెక్చరర్ వుద్యోగం యిప్పించింది. అయితే మనింట్లో మాత్రం వుండదు కల్పన కొత్తగా కటించిన యిల్లు అలుడికిస్తున్నా. అందులో వుంటుంది. కావాలంటే నువ్వూ మకాం అక్కడికి మార్చేసుకో. నా అభ్యంతరంలేదు"

* * *

కల్పన మెళ్లో మూడు ముళ్లు వేసేదానికి కొంచెం ముందుగా తను అయ్యే యస్‌కు సెలక్ట్ అయినట్లు తెలిసింది భానుమూర్తికి పెళ్ళితంతు ముగిసే సరికి పందిరంతా తెల్సింది. తెల్సినవాళ్ళు తెలియనివాళ్ళు అంతా ముందుకొచ్చి పోటీలు పడి మరీ అభినందించారతన్ని. అతని తెలివితేటల్ని, కల్పన అరికాలులోవున్న అదృష్టాన్ని తెగపొగిడి పారేశారు.

వార్త వింటూనే ఉలిక్కిపడ్డాడు కేశవయ్య. సంతోషించటానికి బదులుగా విచారించాడు మనసులో. అయ్యేయస్ అలుడిని దమ్మిడీ కట్నంలేకుండా పొందిన ఆయన అదృష్టాన్ని అందరూ పొగడుతుంటే ఆయన తన ప్రణాళికలో అనుకోకుండా వచ్చిన యీ హఠాత్ పరిణామాన్ని ఎలా సాధ్యం చేయాలా అని ఆలోచించసాగేడు.

"అయ్యేయస్ పరీక్ష పాసయినట్లు, యింటర్వ్యూకి వెళ్ళినట్లు నాకు మాటమాత్రం చెప్పేవు కాదయ్యా అల్లుడూ?"

"అదిచెప్పి సహాయం అడుగుదామనే వచ్చానండీ మొదట్లో, కానీ మీరు లెక్చరర్ వుద్యోగం యిప్పిస్తామన్నాక ఆవిషయం ప్రస్తావించటానికి మనసొప్ప లేదు. రాజీపడ్డాను."

"నీబోటి తెలివితేటలు కలవాడికి రెకమెండేషన్లు ఎందుకులే కానీ, యింతకీ లెక్చరర్ వుద్యోగానికిన్నా అయ్యేయస్‌లో ఏముందట?"

మామగారి మాటలో భానుమూర్తికి ఏదో, అపశ్రుతి వినిపించింది. అయినా తొందరపడలేదు మృదువుగా అన్నాడు.

"ఏది గొప్ప ఏది తక్కువన్న పశ్న కాదండీ. యిలాంటి విషయాలలో వ్యక్తుల అభిరుచులు, జీవితాశయాలు ప్రాధాన్యం వహిస్తాయి."

మూడు రాత్రుల ముచ్చటలు కాగానే భానుమూర్తి ట్రయినింగుకు వెళ్ళిపోయాడు అతడిని వారించే ధైర్యం అటు కల్పనకుగాని, ఇటు కేశవరావుకుకాని లేకపోయింది.

* * *

ట్రయినింగు అయ్యాక భానుమూర్తిని ఆంధ్రప్రదేశ్‌లోనే పోస్ట్ చేశారు. అయితే అతని ప్రాంతంలో కాదు-దూరంగా!

సుభద్రమ్మ ప్రోద్బలంతో అల్లుడిని ఆ వుద్యోగం మానేసి రమ్మని ఎందరిచేతో కబురుచేశారు. రికమెండేషన్లు చేయించాడు. వుత్తరాలు రాశాడు.

భానుమూర్తి వారం వారం కల్పనకు వుత్తరాలు రాసేవాడు. మామగారి ప్రతి వుత్తరానికి జవాబు వ్రాసేవాడు. అయితే ఎందులోనూ వుద్యోగం విషయం ప్రస్తావించేవాడేకాదు.

"ఏమోననుకొన్నాం కాని అల్లుడు మనమనుకొన్నంత మంచివాడేం కాదు. మంచివాడు, బుద్ధిమంతుడని అప్పుడు మీరేమో వుబ్బగొట్టేరు మమ్మల్ని"

"మంచివాడేనే, కానీ గట్టివాడు. ఎంత గట్టివాడు కాకపోతే అయ్యేయస్ మొదటి దెబ్బలోనే పాసవుతాడు? మనతో మంచిగా వుంటూనే మనల్ని లొంగ తీసుకొంటున్నాడు. నా అల్లుడు నాకన్నా గొప్పవాడే"

ఎన్నను కొన్నా సుభద్రమ్మ కూతుర్ని వదిలి వుండటానికి సుతరామూ అంగీకరించక పోవటంతో కల్పనను కాపురానికి పంపటం సమస్యే అయింది.

యిదిలా వుండగా భర్తనుంచి వుత్తరం వచ్చిన రోజల్లా కల్పనకు మొదటి మూడు రాత్రులు గుర్తు వస్తుండేవి. క్రమేపి అగుర్తు రావటం రోజుల్లోకి, గంటల్లోకి, క్షణాల్లోకి మారేయి.

అంచేత వున్నట్లుండి వోరోజు కాపురానికెళ్ళే సమస్యను ఆమె పరిష్కరించి పారేసింది.

"నేను ఆయన దగ్గరి కెళ్తాను నాన్నా"

కేశవరావు కూతురు మాటలకు ఆశ్చర్యపోలేదు. పైగా అల్లుడి గొప్పతనానికి, నేర్పుకు గర్వపడ్డాడు కాని సుభద్రమ్మ మాత్రం బోలెడంత ఆశ్చర్యపోయింది. కూతురికి ఏమేమో చెప్పబోయింది.


ఎన్ని చెప్పినా కల్పనమాత్రం వెళ్తానన్న నిర్ణయం మార్చుకోలేదు. పైగా వెంటనే తీసికెళ్ళమని మంకుపట్టు పట్టింది. అదీ గారాబంలో వోభాగమేనని సుభద్రమ్మకు అప్పటికీ అర్థంకాలేదు!

* * *

కాపురానికి వెళ్ళిన కొన్ని రోజుల దాకా కల్పనకు సుభద్రమ్మ గుర్తుకే రాలేదు. భానుమూర్తి ప్రేమలో ఆమె పూరిగా మునిగిపోయింది. వర్ధనమ్మ కోడల్ని అతిత గారాబంగా చూసింది. కదిల్తే కాలు కందుతుందేమో నన్నట్లు చూచేవారు యిద్దరూ.

కల్పన కొన్ని నవలల్లో అత్తగారిళ్ళ వర్ణనల్ని చదివింది. అంచేత ఏర్పడ్డభయం ఏదన్నావుంటే అది అర్థంలేనిదని తెలిసిందామెకు.

అయితే యిది తాత్కాలికం. కొత్త అనుభూతులు, అనుభవాలు పాతపడే కొద్దీ ఆమెకు పుట్టిల్లు గుర్తుకు రాసాగింది. తలి దగరు...



ఆడదా?


"మీ గడియారం ఆడదా?" అడిగాడు శంకు వలం గడియారం వంక చూస్తూ.

"కాదు. మగదే!" అన్నాడు రకీల్న వలం.

-బి.ఎమ్.ఆర్. (నూజివీడు)

రచయి(త)త్రులకు శుభవార్త

–బోనేపల్లి మురళి





### మానవత్వం

నౌక నడిసముద్రంలో చెడిపోయింది. ఒడ్డుకు చేరే మార్గం లేదు. నౌకలో వారికి తిండి లేదు. అందరూ కెప్టెన్ రావ్‌ని నానా మాటలూ అన్నారు.

'ఛీ! వాళ్లకి మానవత్వంలేదు.'

"నలే నేను ఆత్మహత్య చేసుకుంటాను నా మాంసం తిని మీరు బ్రతకండి" కెప్టెన్ రావ్ తుపాకి కణతకు గురిపెట్టుకున్నాడు.

"ఆపండి" అరిచాడో వ్యక్తి.

"ఎందుకు?" సంతోషంగా అడిగాడు రావ్

"నాకు మెదడులో మాంసం చాలా ఇష్టం మరోచోట గురిపెట్టుకోండి" అన్నాడా వ్యక్తి.

-కె. రషీదాబేగం (కాజులూరు)

ఉత్తరం రావటంతో పుట్టింటి గాలి వుధృతమయింది.

అయితే భర్త ఎంత ప్రేమగా చూచినా ఆమెకు భానుమూర్తి అంటే వొకవిధమైన భయం. అతని ఎదుట తన అభిప్రాయాలను చెప్పటానికి అందునాపుట్టింటివిషయాలు- ధైర్యం చేయలేకపోయింది. మనసులోనే ఆలోచనల భారంతో కృంగిపోతూ దిగులు పెంచుకోసాగింది.

కల్పనలో వచ్చిన పరిణామాన్ని భానుమూర్తి గుర్తించలేకపోలేదు.

"ఏం కల్పా? అమ్మమీద గాలి మళ్ళిందా? ఒకసారి తీసికెళ్ళనా?

తను అడగలేనిదానిని భర్తే అడగడంతో ఆమె అహం మరీ దెబ్బతింది. భర్త కోరికను తిరస్కరించింది.

అదేసమయంలో భానుమూర్తి క్యాంప్‌కి వెళ్ళవలసి వచ్చింది.

భానుమూర్తి సమక్షంలో అణిగిపోయివున్న కోరిక అతను అటు వెళ్ళగానే విజృంభించింది

"నేను మా యింటికి వెళ్తాను."

వర్ధనమ్మ బిత్తరపోయింది. కొడుకు అడిగినప్పుడుకాదని యిప్పుడీ ధోరణేమిటో ఆమెకు అర్థంకాలేదు.

" ...లాగే వెళవుగానమ్మా ...చెప్పి ...ని రానియ్"

ఆ వొక్కమాటకి కల్పన అత్తగారి... గొడవ పడింది.

అయితే వర్ధనమ్మ శాంతం... హిం...చింది. తల్లిమీద గాలిని మళ్ళించడా...నికి ...ను మరీ అపురూపంగా చూ... కోసా...ంది కల నేను.

అత్తగారి అనురాగరి...క్కు... ఏవో కొద్ది కల్పనకు అను... మరీ మరీ పుర్రుకు రాసాగింది. అత్తగా...ల్లు ...పెద జైలులా, భర్త జైలు అధి...గా, అత్తగారు ... పలా వా... ...నా కన్పించసాగేరు. ఆ జైలు నుంచి తప్పించుకోవటానికి ...రాలు వెతు...సాగింది.

...గా అదే సమయంలో సుభద్ర...కు వొం...ట్లో బాగా...నట్లు వుత్తరం వచ్చింది. ఆ రోజే భానుమూ... క్యాంప్‌నుంచి తిరిగి ...చ్చాలి

"...ాడు రాగానే తీసి...ళ్తాడు ...లేమ...!"

...ని కల్పనకు భర్తతో పుట్టింటికి వెళ్ళా...నిలేదు. తను వొంటరిగా వెళ్ళా...ి. పుట్టింటికి వెళ్ళకూడా మళ్ళీ భర్త గొడవెందుకు?

"...ం? నేను వొంటరిగా వెళ్ళ లేన... మీ అభిప్రాయం? ...పోతే వొం...రిగావెళ్తే మీ ప...ంతా పో...ందని భయమా?" ...ంటూ అత్తగారితో పోట్లాట పెట్టుకొని వొం...రిగా బండెక్కింది.

* * *

...రు దగ్గర పడేకొద్దీ అమ్మ, నా..., అన్నలు,వదినలు, ...మ్ముళ్లు తన...ారు మరీమరీగుర్తుకు రాసాగేరు కల...కు. భర్త అత్తగార... ఆమె మ...పలో నుంచి దూరంగా జరిగి పో...ారు. అత్తగారింట్లో కోల్పో...యి స్వేచ్ఛను దేన్నో పొం...దినట్లు అ...దించింది. పెళ్లి కాకము...దున్న ...పిల్లతత్వం ఆమెను ఆవరించి... అయితే శరీరంలో ఏదో అ...ట!

...లుదిగి టేక్సీఎక్కుతు...ప్పుడే క...తిరుగు తున్నట్టనిపి...ంది.

...ంటి కెళ్ళేసరికి యిల్లంతా ఆనంద...డో వుంది. కల్పనను ...డగానే అ...ందడి మరీ ఎక్కు...యింది. య...ంతా వుత్సాహంతో ...ండిపో...యి...ంది.

...తన రాకవల్ల కలిగిన ఆ...వుత్సాహ...న్ని చూస్తూనే కల్ప...కి శరీర బా...లన్నీ పో...యాయి. ...పిల్లలా అందర్నీ కౌగిలించుకొంది. ఏవేవో సర్దాగా కబుర్లు చెప్పింది.

కబుర్లు కాసేపు ఆపట్టే పెట్టమ్మా. నీ కబుర్లు క్షమ్మగా వినటానికి మరో వ్యక్తి వచ్చి వున్నాడు"

వదిన పరిహాసం పూర్తికాకముందే భానుమూర్తి లోపలినుంచి రావటం చూచింది కల్పన. మంచు ముద్ద అయింది. వుత్సాహమంతా చల్లారిపోయింది. అత్తవారింట్లోనే యింకా వున్నట్లు, వొకజైలు నుంచి మరో జైలుకు మారినట్లు అనుభూతి!

'ఒంటరిగా వచ్చావా కల్పా? ప్రయాణంలో బాగా అలసిపోయినట్లున్నావు. పోనీ అమ్మనుకూడా...'

అతనిచేయి ఆమె శరీరం మీద పడనైనా లేదు, కళ్లు తిరిగి అతని చేతుల్లో పడింది.

అంతా గాబరాపడ్డారు. సుభద్రమ్మ ఏడుపు సాగించింది.

"కంగారు పడకండి. డాక్టరుకు ఫోను చెయ్యండి"

అప్పటికే కేశవరావు ఆపని చేశాడు.

"మీరు ఫోను చెయ్యాల్సింది మేల్ డాక్టరుకుకాదు. ఫిమేల్ డాక్టరుకు."

అంతా అర్థంకానట్లు చూచారు. కాని కొంత అర్థమయింది అందరికీ.

"అవును. యిన్నాళ్లు కల్పనను మీరంతా గారాబం చేశారు. పాతికేళ్ళు వస్తున్నా పదేళ్ల పిల్లనుకొన్నారు. పాతికేళ అని చెప్పటానికి ఎవరో రాబోతున్నారు. యిన్నాళ్ళు గారాబం అనుభవించిన కల్పన మరొకర్ని గారాబం చేయాల్సిన సమయం వస్తోంది-"

ఫోను చేయటానికొకరు, డాక్టరమ్మను స్వయంగా పిల్చుకు రావటానికి మరొకరు, పిల్లకు దిష్టితీసే ప్రయత్నాలు చేయటానికొకరు, పిండి వంటలు చేయించటానికి మరొకరు...యిలా అంతా తలా వొక పనిమీద పరుగులు తీస్తూ వెళ్ళేరు.

కల్పన మాత్రం భానుమూర్తి చేతుల్లో హాయిగా వుంది! ✻

---

క్విజ్ కాంటెస్టు [నెం-3]
మండపేట-533 308.

సరియైన సమాధానాలు:

1. మెహర్‌బాబా, 2. గోదావరి, 3. వెన్న, 4. చలి, 5. మహావి, 6. ఋణం, 7. ప్రభుత్వం, 8. పన్నులు, 9. ఆంధ్రభూమి, 10. కనుము.

★ క్విజ్ నెం-4లో పాల్గొని రూ. 30,000లు గెల్వండి!

ఎంట్రీ ఫారాలకు మా అడ్రసు వ్రాసిన 25 పైసలు కవరు పై అడ్రసుకు పంపండి

★ క్విజ్ నెం-4

ఆఖరు తేదీ: 13-3-79

(CA-71)

---

ఇరుగు పొరుగు -రాజు

